## శాఖలకు కేటాయింపులు (రూ. కోట్లలో)

- ఆర్థిక శాఖ- 54,008
- పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి- 31,605
- వ్యవసాయ సహకార- 24,439
- సాగునీటి రంగం- 23,373
- ఇంధన శాఖ- 21,221
- ప్రాథమిక విద్య- 19,464
- పురపాలక పట్టణాభివృద్ధి- 17,677
- గృహ నిర్మాణం- 14,154
- వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమం- 12,393
- ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ- 11,561
- వెనుకబడిన తరగతుల సంక్షేమం- 11,405
- హోం శాఖ- 10,188
- గిరిజన సంక్షేమ శాఖ- 7522
- రోడ్లు-భవనాల శాఖ- 5907
- పౌర సరఫరాలు- 5734
- రవాణా శాఖ- 4485

# తెలంగాణ బడ్జెట్- 2025-26

- రాష్ట్ర బడ్జెట్‌ను మార్చి 19న శాసనసభలో డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టగా, శాసన మండలిలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ప్రవేశ పెట్టారు.
- మొత్తం బడ్జెట్ రూ. 3.04 లక్షల కోట్లలో అత్యధికంగా 34.21 శాతం అంటే రూ. 1,04,329 కోట్లు సంక్షేమ పథకాలకే కేటాయించింది.
- కాంగ్రెస్ పార్టీ అభయహస్తం పథకం అమలుకు సంబంధించిన 6 గ్యారంటీలకు రూ. 56,084 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లో ఈ పథకాలకు రూ. 47,167 కోట్లు కేటాయించగా, ఈసారి రూ. 8,917 కోట్లు పెంచారు.
- రాష్ట్ర ఆర్థిక ద్రవ్యలోటు రూ. 54,009.74 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. అంటే అంచనా వేసిన వ్యయం కంటే ఆదాయం రూ. 54,009. 74 కోట్లు తక్కువగా వస్తుంది.
- ఈ ఆర్థిక ద్రవ్య లోటును పూడ్చేందుకు దాదాపు రూ. 69,639 కోట్లను కొత్తగా రుణాలుగా సేకరించనుంది.
- గత బడ్జెట్ రూ. 2,91,059 కోట్లుగా తొలుత ప్రకటించినా చివరికి ఆదాయం తగ్గడంతో తాజాగా సవరించిన బడ్జెట్‌ను రూ. 2,66,708.69 కోట్లుగా వెల్లడించింది.
- 2025-26 బడ్జెట్ రూ. 3,04,466.55 కోట్లలో పన్నుల ద్వారా రూ. 1,45,419. 58 కోట్లు, పన్నేతర రాబడి కింద రూ. 31,618.77 కోట్లు, కేంద్రం నుంచి గ్రంట్స్ రూ. 22,782 కోట్లు, కేంద్రం పన్నుల్లో రాష్ట్రం వాటా కింద రూ. 29,899.77 కోట్లు వస్తాయని అంచనా వేశారు. ఇవి నేరుగా రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరే ఆదాయ వనరులు. ఇవి కాకుండా కొత్తగా సేకరించే రుణాలు రూ. 69,639 కోట్లు కూడా ఆదాయంలో కలిపి మొత్తం రూ. 3.04 లక్షల కోట్లకు పైగా బడ్జెట్ చూపింది.
- 2024-25 బడ్జెట్‌లో పన్నుల రాబడి రూ. 1,29,406.75 కోట్లు రాగా ఈ బడ్జెట్‌లో రూ. 16,012.83 కోట్లు పెరిగి మొత్తం రూ. 1,45,419.58 కోట్లు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసింది.
- బడ్జెట్‌లో చూపిన మరో కీలక పద్దు పన్నేతర ఆదాయం కింద చూపిన రూ. 31,618.77 కోట్లు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చర్యల ద్వారా ఈ ఆదాయం వస్తుంది. ప్రధానంగా భూముల అమ్మకాలపై రూ. 20 వేల కోట్లకు పైగా రావచ్చని అంచనా వేస్తుంది. మద్యం దుకాణాలను రెండేళ్లకోసారి వేలం వేస్తారు. ఈ వేలం ప్రక్రియ వచ్చే ఆర్థిక సంవత్సరంలో నిర్వహించాల్సి ఉందని, వీటి ద్వారా రూ. 3 వేల కోట్ల నుంచి రూ. 4 వేల కోట్ల వరకు రావచ్చని అంచనా. భవనాలు, స్థలాల ద్వారా మరికొంత కలిపితే పన్నేతర ఆదాయం మొత్తం రూ. 31,618.77 కోట్లు రావచ్చని అంచనా.

### వ్యవసాయ రంగం

- వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం 2025-26 బడ్జెట్‌లో రూ. 24,439 కోట్లు కేటాయించింది. దీనిలో రైతు భరోసాకు రూ. 18 వేల కోట్లు ప్రతిపాదించింది.
- 2024-25 బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేటాయింపులు రూ. 49,383 కోట్లు కాగా ఇందులో రూ. 26 వేల కోట్లు రుణమాఫీకి కేటాయించారు. ఈ రుణమాఫీ పథకంలో 25.35 లక్షల మంది రైతులకు రూ. 20,616.89 కోట్లు చెల్లించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.
- ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించేందుకు ఈ విభాగానికి రూ. 2149 కోట్లు కేటాయించి, దీనిలో రూ. 258 కోట్లు ఆయిల్‌పామ్ సాగుకు నిర్దేశించింది.
- ఉద్యాన పంటల సాగులో బిందుసేద్యం కోసం సౌర విద్యుత్తును ఉపయోగించే రైతులకు రూ. 14 కోట్ల ప్రోత్సాహక సబ్సిడీ ఇవ్వనుంది.
- వ్యవసాయానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద రూ. 4 వేల కోట్లు, విత్తనాల సబ్సిడీకి రూ. 10 కోట్లు, నూతన విత్తన విధానం అమలుకు రూ. 10 కోట్లు కేటాయించింది.

### సన్న వడ్లకు ప్రోత్సాహం

- రాష్ట్రంలో సన్న వడ్ల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 బోనస్ ప్రకటించింది. రాష్ట్రంలో వానాకాలం సీజన్‌లో సన్న వడ్ల సాగు 25 లక్షల ఎకరాల నుంచి 40 లక్షల ఎకరాలకు పెరిగింది. హామీ ఇచ్చిన విధంగా ప్రభుత్వం రూ. 1206.44 కోట్లు బోనస్‌గా చెల్లించింది. ఈ బడ్జెట్‌లో సన్న వడ్ల సాగును మరింత పెంచేందుకు వీలుగా బోనస్ ప్రోత్సాహక నిధులను రూ. 1800 కోట్లకు పెంచింది.
- భూమి లేని వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించింది. దీని కింద ఒక్కొక్కరికి రూ. 6 వేల చొప్పున జమ చేసింది. గతంలో ఈ పథకానికి రూ. 906 కోట్లు కేటాయించగా లబ్ధిదారుల సంఖ్య తక్కువగా ఉండటంతో తాజా బడ్జెట్‌లో రూ. 600 కోట్లు కేటాయించింది.

### రైతు బీమా

- 18 నుంచి 60 ఏళ్లలోపు వయసున్న రైతులు మరణిస్తే రూ. 5 లక్షల పరిహారం అందించే రైతు బీమా పథకానికి రూ. 1589 కోట్లు కేటాయించారు.

### పంట బీమా పథకం

- ఈ పథకం వచ్చే సీజన్‌లో అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ బడ్జెట్‌లో ఈ పథకానికి రూ. 1300 కోట్లు కేటాయించింది.

### పశుసంవర్ధక, మత్స్య శాఖ

- ఈ రంగం అభివృద్ధి కోసం ఈ బడ్జెట్‌లో 1674 కోట్లు కేటాయించారు.

### సాగు నీటి పారుదల రంగం

- తాజా బడ్జెట్‌లో ఈ రంగానికి రూ. 23,373 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లో రూ. 22,301 కోట్లు కేటాయించారు. అదనంగా రూ. 1072 కోట్లు పెంచారు.
- ప్రాజెక్టుల నిర్మాణాలకు కావాల్సిన భూ సేకరణకు రూ. 938 కోట్లు కేటాయించారు.

### మహిళా పథకాల కేటాయింపులు

- మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలకు ఈ బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించింది. బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ. 500 కే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్‌కు రూ. 7108 కోట్లు కేటాయించారు.

### ఉచిత ప్రయాణానికి

- గత బడ్జెట్‌లో- రూ. 4,084.43 కోట్లు
- తాజా బడ్జెట్‌లో- రూ. 4305 కోట్లు.

### రూ. 500 గ్యాస్ సిలిండర్

- గత బడ్జెట్‌లో- రూ. 723 కోట్లు
- తాజా బడ్జెట్‌లో- రూ. 723 కోట్లు

### గృహజ్యోతికి

- గత బడ్జెట్‌లో- రూ. 2418 కోట్లు
- తాజా బడ్జెట్‌లో- రూ. 2080 కోట్లు

### పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి

- దీనికి తాజా బడ్జెట్‌లో రూ. 31,606 కోట్లు కేటాయించారు. ఇది గత బడ్జెట్ కంటే రూ. 1790 కోట్లు ఎక్కువ.
- గత బడ్జెట్‌లో రూ. 29,816 కోట్లు కేటాయించారు.

### చేయూత

- ఆసరా పింఛన్ల కోసం ప్రభుత్వం రూ. 14,861 కోట్లు కేటాయించింది. ప్రస్తుతం సాధారణ పెన్షన్ నెలకు రూ. 2016. దివ్యాంగుల పెన్షన్ రూ. 3016. ఈ బడ్జెట్‌లో సాధారణ పింఛన్ రూ. 4000, దివ్యాంగులకు రూ. 6000 చెల్లించేందుకు ప్రభుత్వం అనుమతించింది.
- మహిళా శక్తి పథకం కింద మహిళా సంఘాలు తీసుకునే రుణాలకు వడ్డీ చెల్లించేందుకు రూ. 1511 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లో రూ. 1302 కోట్లు కేటాయించారు.
- బ్యాంక్ రుణాలు తీసుకునే మహిళా సంఘాల సభ్యులకు రూ. 2 లక్షల ప్రమాద బీమాకు రూ. 96.53 కోట్లు, పేదరిక నిర్మూలన కార్యక్రమాలకు రూ. 1075 కోట్లు కేటాయించారు.
- మహిళా శిశు సంక్షేమానికి రూ. 2862 కోట్లు కేటాయించారు. సమీకృత శిశు అభివృద్ధి పథకానికి (ఐసీడీఎస్) రూ. 349.55 కోట్లు, సఖి నివాసాలకు రూ. 32.9 కోట్లు, దివ్యాంగుల ఉపకరణాలకు రూ. 50 కోట్లు, వివాహాల ప్రోత్సాహకాల కోసం రూ. 15 కోట్లు కేటాయించారు.

### సంక్షేమానికి నిధులు

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖలకు రూ. 34,079 కోట్లు కేటాయించారు. ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధితో కలిపితే రూ. 72,396.43 కోట్లు. గత బడ్జెట్ కంటే రూ. 10,899 కోట్లు పెరిగింది.
  శాఖల వారీగా (రూ. కోట్లలో)
  సాంఘిక- 11,561
  గిరిజన- 7522
  వెనుకబడిన తరగతులు- 11,405
  మైనారిటీ- 3591
- కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు రూ. 3683 కోట్లు కేటాయించారు. ఎస్సీలకు రూ. 600 కోట్లు, ఎస్టీలకు రూ. 260 కోట్లు, బీసీలకు రూ. 2173 కోట్లు, మైనారిటీలకు రూ. 650 కోట్లు కేటాయించారు.

### రాజీవ్ యువ వికాసం

- ఈ పథకానికి ప్రభుత్వం రూ. 6 వేల కోట్లు కేటాయించింది. ఈ పథకం ద్వారా 5 లక్షల మందికి స్వయం ఉపాధి కల్పించేందుకు వీలుగా నిధులు కేటాయించింది.ఈ పథకంలో ఎస్సీలకు రూ. 2 వేల కోట్లు, బీసీలకు రూ. 1800 కోట్లు, ఎస్టీలకు 1360 కోట్లు, మైనారిటీలకు రూ. 840 కోట్ల నిధుల్ని కేటాయించింది. ఈ పథకం దరఖాస్తుల స్వీకరణ మార్చి 17 నుంచి ఏప్రిల్ 5 వరకు గడువు ఉంది. అర్హులైన వారికి స్వయం ఉపాధి పథకాల యూనిట్లు మంజూరు పత్రాలు జూన్ 2న ఇవ్వనుంది.



- రాష్ట్ర ఆదాయం మొత్తం రూ. 3,04,466.55 కోట్లు ఉంటుందని, రూ. 498.45 కోట్లు అధిక వ్యయం ఉంటుందని ప్రభుత్వం అంచనా వేసింది. బడ్జెట్ సమగ్ర స్వరూపం (రూ. కోట్లలో)

| అంశం | 2023-24 వాస్తవ గణాంకాలు | 2024-25 సవరించిన అంచనా | 2025-26 బడ్జెట్ అంచనా |
|---|---|---|---|
| 1) రెవెన్యూ రాబడులు | 1,69,293.36 | 2,02,107.69 | 2,29,720.62 |
| కేంద్ర పన్నుల్లో వాటా | 23,742.04 | 27,050.25 | 29,899.77 |
| పన్ను ఆదాయం | 1,11,798.13 | 1,29,406.75 | 1,45,419.58 |
| పన్నేతర ఆదాయం | 23,819.50 | 25,814.54 | 31,618.77 |
| గ్రాంట్లు | 9,933.68 | 19,836.15 | 22,782.50 |
| 2) మూలధన వసూళ్లు | 61,496.01 | 64,501 | 74,645.92 |
| బహిరంగ మార్కెట్ రుణాలు | 49,618.00 | 56,940.00 | 64,539 |
| కేంద్రం నుంచి రుణాలు | 1948.34 | 2500 | 4000 |
| ఇతర రుణాలు | 910.22 | 1000 | 1000 |
| డిపాజిట్లు తదితరాలు | 8984.18 | 4000 | 4000 |
| రుణాలు, అడ్వాన్సులు | 35.97 | 61.00 | 1106.92 |
| 1+2 మొత్తం రాబడులు | 2,30,789.50 | 2,66,708.69 | 3,04,466.55 |
| రెవెన్యూ వ్యయం | 1,68,514.09 | 1,96,218.98 | 2,26,982.29 |
| అందులో వడ్డీల చెల్లింపు | 24,347.19 | 17,729.77 | 19,369.02 |
| మూలధన వ్యయం | 43,917.62 | 33,087.85 | 36,504.45 |
| రుణాలు, అడ్వాన్సుల చెల్లింపులు | 6,860.77 | 19,626.32 | 21,350.55 |
| పాత బాకీల చెల్లింపు | 9,341.17 | 13,117.60 | 15,848.20 |
| కేంద్ర రుణాల చెల్లింపు | 324.70 | 397.66 | 440.85 |
| ఇతర రుణాల చెల్లింపు | 2,852.93 | 3,486.10 | 3,738.66 |
| మొత్తం వ్యయం | 2,31,825.37 | 2,66,034.51 | 3,04,96500 |

**నోట్:** మొత్తం రాబడులు, వ్యయం.. రిజర్వ్ బ్యాంక్ నుంచి తీసుకునే రూ. 100 కోట్ల చేబదుళ్లతో కలిపి

### వివిధ ప్రాజెక్టులకు కేటాయింపులు (రూ. కోట్లలో)

| | |
|---|---|
| కాళేశ్వరం- | 2685 |
| పాలమూరు-రంగారెడ్డి- | 1715 |
| నారాయణ-కొడంగల్ ఎత్తిపోతల (వనపర్తి సర్కిల్)- | 849 |
| భీమా- | 594 |
| శ్రీపాద ఎల్లంపల్లి- | 350 |
| వరద కాలువ (కరీంనగర్)- | 299 |
| లోయర్ పెన్‌గంగ- | 180 |
| మంచిర్యాలలో రక్షణ గోడల పనులు- | 100 |
| డ్యాం రిహాబిలిటేషన్ పనులు (ప్రపంచ బ్యాంక్)- | 75 |
| రాజోలిబండ మళ్లింపు పథకం (ఆర్‌డీఎస్)- | 42 |
| ప్రాణహిత-చేవెళ్ల- | 32 |
| పీవీ నరసింహారావు కంతనపల్లి- | 24 |
| జూరాల- | 17 |
| కల్వకుర్తి- | 800 |
| శ్రీశైలం ఎడమగట్టు కాలువ- | 900 |
| సీతారామ- | 739 |
| డిండి- | 400 |
| జే చొక్కారావు దేవాదుల- | 300 |
| నాగార్జునసాగర్ ఎత్తిపోతలు- | 298 |
| నెట్టెంపాడు- | 144 |
| ఎస్‌ఆర్‌ఎస్‌పీ-1- | 100 |
| కోయిల్‌సాగర్- | 81 |
| మూసీ ప్రాజెక్ట్- | 50 |
| సింగూరు- | 45 |
| లెండి- | 42 |
| ఎస్‌ఆర్‌ఎస్‌పీ-2- | 35 |
| కడెం- | 33 |
| నిజాంసాగర్- | 32.68 |
| గోదావరి బోర్డు- | 12 |
| కృష్ణా బోర్డు- | 16 |

### పురపాలక శాఖ

- రూ. 17,677 కోట్లు కేటాయించారు. మహానగరానికి ప్రధాన కేటాయింపులు
- జీహెచ్‌ఎంసీ- రూ. 3103 కోట్లు
- జలమండలి- రూ. 3385 కోట్లు
- మూసీ అభివృద్ధి- రూ. 1500 కోట్లు
- మెట్రో రైలు- రూ. 1150 కోట్లు

### ఇందిరమ్మ గృహాలు

- ఈ పథకానికి రూ. 12,571 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లో రూ. 8424 కోట్లు కేటాయించారు. అదనంగా రూ. 4147 కోట్లు పెరిగింది.
- ఏటా నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున రాష్ట్రంలో 4.50 లక్షల ఇళ్లను అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున కేటాయిస్తారు.

### వైద్యరంగం

- వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు రూ. 12,393 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్ కంటే రూ. 925 కోట్లు అదనం.
- కార్పొరేట్ ఆస్పత్రుల్లో పేదలకు ఉచిత వైద్యం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి రూ. 1143 కోట్లు కేటాయించారు. ఈ పథకం ద్వారా రూ. 10 లక్షల వరకు వైద్య సేవలు అందిస్తున్నారు.